

















అరటికాయల లారీ బోల్తా


ప్రమాదానికి గురై బోల్తాపడిన లారీ

కొమరోలు: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అరటికాయల లోడుతో వెళుతున్న లారీ బోల్తాపడింది. ఈ సంఘటన మండలంలోని యర్రపల్లె సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. తాడిపత్రి నుంచి ఒరిస్సాకు వెళుతున్న లారీ బోల్తా పడటంతో కాయలన్నీ చల్లాచెదురుగా పడిపోయాయి. కాగా లారీ డ్రైవర్ నిరంజన్, నటబార్‌లకు గాయాలయ్యాయి.

బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న హెచ్‌ఎం విప్లవకుమార్

మార్కాపురం రూరల్: మండలంలోని వేములకోట జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.లలిత సలోమీ, అరుణకుమారి, వాసవి మాట్లాడుతూ.. కనీస వివాహ వయసు బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు అని పేర్కొన్నారు. బడిమానేసిన పిల్లలను చదువుకునేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. హెచ్‌ఎం విప్లవ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఎం.జయలక్ష్మి, సరిత, వై.రాములు, సునీత కుమారి, పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాత

పొదిలి రూరల్: మండలంలోని చింతగుంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంటీఎస్ ఉపాధ్యాయుడు దోర్నాల కొండారెడ్డి మంగళవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన తన తండ్రి నందిపాలెం మాజీ సర్పంచ్ దోర్నాల వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు.అంతేగాక మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగలక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా ఉడుముల జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ఉడుముల

కొనకనమిట్ల: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం చినారికట్లలో వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉడుములతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సూరవరపు పెద్దవెంకటరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, యూత్ నాయకులు టంగుటూరి వెంకట్రావుయాదవ్, కోటపాటి బ్రహ్మారెడ్డి, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, సీసీ కెఆర్ శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచార జాతాకు ఘన స్వాగతం


పతాకాన్ని ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పొదిలి: యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచార జాతా మంగళవారం రాత్రి పొదిలిలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయం వద్ద పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు ఏ.బాదుల్లా యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి పి.బాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు రవి మాట్లాడుతూ.. యూటీఎఫ్ ఉద్యమ పథాన్ని వివరించారు. కాకినాడలో నిర్వహించనున్న స్వర్ణోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పి.రమణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుజ్జిబాబు, పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు, నాయకులు పాలడుగు వెంకటేశ్వర్లు, శివరాజు కామేశ్వరరావు, బి.శ్రీనివాసరెడ్డి, తోట శ్రీనివాసులు, వెన్నెల మల్లికార్జున, రవీంద్రబాబు, మస్తాన్‌వలి, గంట ఆంజనేయరెడ్డి, జె.వెంకటేశ్వర్లు, వై.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖురాన్ కంఠస్థ పోటీల్లో ప్రతిభ

కంభం: ఖురాన్ పఠనం ద్వారా బాల్యం నుంచే ఆధ్యాత్మిక, నైతిక విలువలు పెరుగుతాయని జమాఅతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ ఖాన్ అన్నారు. మార్కాపురంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్, జమాఅతే ఇస్లామిహింద్ సంయుక్తంగా నిర్వహించిన ఖురాన్ కంఠస్థ పోటీల్లో కంభానికి చెందిన తస్నియా, సాఖిబ్ మహమ్మద్ ఖాన్, పర్వీన్, ఆతికా తబస్సుమ్‌లు ప్రతిభ కనబరిచి జనవరి 5న నెల్లూరులో జరిగే సెమి ఫైనల్స్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను జమాఅతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు రసూల్‌బేగ్, మొహమ్మద్ రఫి, ఆసిఫ్ ఖాన్, రషీదుల్లా ఖాన్, సద్దాం హుస్సేన్, షైక్షావలి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు





నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025 HAPPY NEW YEAR

నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

● మాజీ ఎమ్మెల్యేలు అన్నా, జంకె

మార్కాపురం: నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నామని మాజీ ఎమ్మెల్యేలు, మార్కాపురం, గిదదలూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గంలోని అధికారులకు వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జాగ్రత్తగా జరుపుకోవాలని సూచించారు.

రైతులు పంట మార్పిడి చేయాలి

గిద్దలూరు రూరల్: రైతులు పంట మార్పిడి చేయాలని సహాయ వ్యవసాయ శాఖ సంచాలకుడు డి.బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని కంచిపల్లె, తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి, విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

గిద్దలూరు రూరల్: అనంతపురం జిల్లాలో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్న బి.వి.శేషాద్రి మరణానికి నిరసనగా న్యాయవాధులు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఆయన మరణానికి కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదులు వెంకటేశ్వరరావు, హిమశేఖరరెడ్డి, సంగీతరావు, షరీఫ్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యాలయం ఇన్‌చార్జి శివారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.